# ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌ను అభినందించిన సీపీ

భువనగిరి నేరవిభాగం, న్యూస్‌టుడే: థాయిలాండ్‌లో నిర్వహించిన ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2024(ఏఎమ్ఏ) పోటీల్లో నాలుగు పతకాలు సాధించిన ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ అంబోజు అనిల్ కుమార్‌ను సీపీ తరుణ్‌జోషి అభినందించారు. కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో అనిల్ కుమార్‌ను పోలీసు అధికారులు అభినందించారు. డీసీపీ రాజేష్ చంద్ర, ఆర్ అదనపు డీసీపీ వినోద్‌కుమార్, ఏసీపీ మహేశ్వర్, ఆర్ఐలు వెంకటేశ్వర్లు, శేఖర్, శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



**అనిల్ కుమార్‌ను అభినందిస్తున్న సీపీ తరుణ్‌జోషి, చిత్రంలో డీసీపీ రాజేష్ చంద్ర, ఏఆర్ అదనపు డీసీపీ వినోద్‌కుమార్**



# మరిన్ని పతకాలు సాధించాలి

- **అంతర్జాతీయ క్రీడాకారున్ని అభినందించిన రాచకొండ సిపి**

**భువనగిరి, విశాలభారతి:** థాయ్ లాండ్ దేశంలో జరుగుతున్న 28వ ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2024 బంగారు, కాంస్య పతకాలు సాధించిన హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్ కుమార్ ని రాచకొండ కమిషనర్ డా తరుణ్ జోషి ఐపీఎస్ అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా భువనగిరి కలెక్టరేట్ లో శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం సిపి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని పతకాలు సాధించి పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకురావాలని మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఫిబ్రవరి నెలలో 22 నుంచి 25 వరకు జరిగిన 28వ ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2024 (ఏఎంఎ) 45 సం.ల విభాగంలో నాలుగు పతకాలు (1 బంగారు పతకం, 3 కాంస్య పతకాలు) సాధించడం జరిగింది.అందులో 4×400 మీటర్లు రిలేలో బంగారు పతకం మరియు 800 మీటర్లు, 1500 మీటర్లు,5000 మీటర్లు, పరుగు పందెంలో కాంస్యం పతకాలు సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి డిసిపి ఎం.రాజేష్ చంద్ర ఐపీఎస్, ఎ ఆర్ అడిషనల్ డిసిపి బి.వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.